

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 6 మే 2025 పేజీలు 8


## జడ్చర్ల బైపాస్ రోడ్డుకు నితిన్ గడ్కరీ పచ్చజెండా

- ఎమ్మెల్యేల వినతిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి
- ఎన్.హెచ్ 44, ఎన్.హెచ్ 167 అనుసంధానిస్తూ బైపాస్ రోడ్డు నిర్మాణం
- బైపాస్ రోడ్డు జడ్చర్ల అభివృద్ధిలో మైలు రాయి అవుతుందన్న ఎమ్మెల్యేలు
- ఎంపీ డీకే అరుణతో కలిసి గడ్కరీకి వినతి పత్రాన్ని సమర్పించిన ఎమ్మెల్యేలు





**మహబూబ్‌నగర్, వేంజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా సమగ్రాబివృద్ధిలో భాగంగా జడ్చర్ల బైపాస్ రోడ్ ను నిర్మించాలని కేంద్ర రోడ్లు, జాతీయ రహదారుల శాఖామంత్రి నితిన్ గడ్కరీకి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. కేంద్ర మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యేలు తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని షాద్ నగర్ నియోజకవర్గంలోని కన్హా

మిగతా 2లో

## రైతన్నలుశాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

- అన్నదాతల అవగాహన కార్యక్రమంలో ఎంపీమల్లురవి



**వంగూరు మేజర్ న్యూస్.** రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించి ఆధునిక పద్ధతులతో వ్యవసాయాన్ని సాగు చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యు లు మల్లు రవి అన్నారు. వ్యవసాయ విశ్వవి ద్యాల యం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు వానాకాలం సాగుకు రైతులను సన్నద్ధం చేసేందుకు మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు నేటి నుండి జూన్ 13వ తేదీ వరకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం సీఎం సొంత గ్రామమైన మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ శాస్త్రవేత్తల సూచనల ప్రకారం నాణ్యమైన విత్తనాలను వేసుకొని ఆధునిక పద్ధతులలో వ్యవసాయాన్ని సాగు చేసి లాభదాయకమైన పంటలను వేసి అధిక దిగుబడులతో లాభాలను పొందాలన్నారు. పంటలకు తక్కువ యూరియాను వాడి సాగు ఖర్చులను తగ్గించాలని సాగునీటిని సమర్థంగా వాడాలని చెట్లను నాటి భావితరాలకు అందించాలని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డిమాట్లాడుతూ వ్యవసాయంలో మెలుకువలు పాటించాలని అన్నారు. పంట మార్పిడిని

మిగతా 2లో

## ఇందిరమ్మ ఇళ్ల అర్హుల తుది జాబితా సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ ఇళ్ల అర్హుల తుది జాబితా సిద్ధం చేయాలని సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఆర్‌డివో కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి నాగర్ కర్నూల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాడూరు, తెలకపల్లి, నాగర్ కర్నూల్,బిజినపల్లి, తిమ్మాజీపేట, మండలాలు, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అర్హుల జాబితా పై మండలాల ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్‌లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు,ఎన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు, మార్కింగ్ అయినవి ఎన్ని,నిర్మాణ పనులు ప్రారంభించినవి ఎన్ని అని అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ%ొ%. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిరుపేదలకు సొంత ఇళ్లను అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన

మిగతా 2లో

## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను సాధ్యమైనంత వరకు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రెవెన్యూ సదస్సు నిర్వహణకు పైలెట్ మండలంగా గోపాలపేటను ఎంపిక చేసిన నేపథ్యంలో సోమవారం చెన్నూరు, జయన్న తీర్మలాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కలెక్టర్ జయన్న తీర్మలాపూర్ గ్రామాన్ని సందర్శించి గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. మొత్తం వచ్చిన దరఖాస్తులు, ఏ రకమైన దరఖాస్తులు వచ్చాయో స్వయంగా పరిశీలించారు. చెన్నూరు గ్రామంలో మొత్తం 36 దరఖాస్తులు, జయన్న తీర్మలాపూర్ గ్రామంలో 25 వెరసి 61 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసిల్దార్ పాండు వివరించారు. అందులో సెక్సెషన్ 18, మిస్సింగ్ సర్వే 2, పెండింగ్ మ్యుటేషన్ 1, డిజిటల్ సైన్ 1, ఎక్స్టెంట్ వెరియషన్ 2, నేమ్ కరెక్షన్ 5, పార్ట్ బి 1, అసైన్డ్ పట్టా 3, ఇతరములు 28 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేయాలని, సక్సెషన్ కు సంబంధించి వెంటనే నోటీస్‌లు జారీ చెయ్యాలని సూచించారు. కుటుంబ సభ్యుల ధృవ పత్రాలకు ఒక మీసేవ సిబ్బందిని సిస్టమ్ తో పాటు వెంట కూర్చోబెట్టుకొని త్వరగా అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గోపాల్పేట తహసిల్దార్ పాండు, తహసిల్దార్ రాజు, డిటి తిలక్ రెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.




## దేశవ్యాప్త కుల గణనతో అన్ని వర్గాలకు న్యాయం

### - ఓబీసీ మోర్చ జిల్లా నాయకులు బాల్ రాజ్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జనగణలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ఎంతో న్యాయం జరుగుతుందని ఓబీసీ మోర్చ నారాయణ పేట జిల్లా నాయకులు కొండ సత్య యాదవ్ సైన్యం నారాయణ పేట జిల్లా నాయకులు బాల్ రాజ్ యాదవ్ పేర్కొన్నారు. దేశ చరిత్రలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం 140 కోట్ల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఆయన ఒక ప్రకటన లో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు కేంద్రంలో ఒక్క సారి కూడా కుల గణన చేపట్టలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణన చేపట్టడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు పుష్కలంగా లభిస్తాయని బాల్ రాజ్ యాదవ్ అన్నారు.

## జన కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

### - బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా జన కుల గణన చేపట్టాలని ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ కుల గణన చేపట్టలేక పోయిందని అన్నారు.కానీ తెలంగాణలో చేపట్టిన తప్పుల తడక కుల గణన దేశానికే రోల్ మోడల్ అని చంకలు గుద్దుకుంటు న్నారని అది రాంగ్ మోడల్ అని విమర్శించారు.దేశ చరిత్రలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం 140 కోట్ల ప్రజలకు లబ్ధి చేకూరు తుందన్నారు. కులగణన చేపట్టడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వపథకాలు, రిజర్వేషన్లు అభించి కులాల వారీగా న్యాయం జరుగుతుందనీ అన్నారు.

## మే 20న జాతీయ సమ్మె



**నారాయణపేట టౌన్ మెజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని మే 20 జరుగు దేశవ్యాప్త సమ్మెలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు సీనియర్ మెటిలు అందరూ పాల్గొంటున్నట్లు నారాయణపేట మండల ఎంపీడీవో సుదర్శన్ కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నాయకులు బి. కాశీనాథ్,సిఐటియు జిల్లా కార్యదర్శి బి బలరాం మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని దేశ సంపదను బడా బాబులకు అప్పజెప్పే నేషనల్ మోనిటైజేషన్ పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు క్షేత్రస్థాయికులకు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు సేవలు చేస్తూ దేశములో మత విద్వేషాలను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ మతోన్మాద విధానా లకు నిరసనగా జరుగు దేశవ్యాప్త సమ్మెను నారాయణపేట జిల్లాలో విజయవంత ం చేయాలని కోరారు సమ్మె నోటీసులు అందజేసిన వారిలో క్షేత్ర సహాయకుల సంఘం నాయకులు ప్రసాద్ రఘుపతి వెంకటేష్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు అందజేత



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వ ర్యంలో (సిఐటియు అనుబంధం) భూత్పూర్ మున్సిపల్ కార్మికులు కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు స్వాతంత్ర ఫెడరేషన్స్,అసోసియేషన్ల జెయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ లో భాగంగా 2025 మే 20న సార్వత్రిక సమ్మె నోటీసును భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ కు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని,కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ వారిని పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని కోరుతూ సమ్మె జరుగుతుం దని కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వీ.కురుమూర్తి, యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జడ్చర్ల మున్సిపల్ అధ్యక్షులు మహేష్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ కృష్ణ,భూత్పూర్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాసులు, లింగ గళ్ళ నరసింహులు మాసమ్మ,భారతమ్మ,నాగమణి పాల్గొన్నారు.

## చెట్లు నరికిన వ్యక్తిపై కేసు నమోదు







**మల్దకల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకం క్రింద జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని దాసరి పల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం రోడ్డుకి ఇరువైపులా చెట్లను నాటారు. దాసరి పల్లి గ్రామానికి చెందిన మొద్దుల వ్యాపారి టోపీ వెంకటన్న కౌలుకు వేసుకున్న పొలంలో చెట్లు అడ్డుగా ఉన్నాయని సోమవారం 10 గంటలకు గ్రామపంచాయతీ నుంచి అనుమతి తీసుకోకుండా చెట్లను దౌర్జన్యంగా ప్రోక్లైన్ తో పట్టపగలే చెట్లను నరికి వేశారు. గ్రామ పంచాయతీ నుంచి అనుమతి తీసుకోకుండా చెట్లను తొలగించినందుకు పంచాయతీ కార్యదర్శి పరమేష్ ఎంపీడీవో ఆంజనేయ రెడ్డికు తెలిపారు. ఈ విషయంపై వెంటనే ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి టోపీ వెంకటన్న పై మల్దకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎవరైనా చెట్లను తొలగించాలనుకున్నవారు గ్రామపంచాయతీ నుంచి అనుమతి తీసుకోవాల న్నారు. లేనిపక్షంలో హరితహారంలో భాగంగా నాటిన చెట్లను నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి హెచ్చరించారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి : తహసీల్దార్ సునీత




**చారకొండ: మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి బయటికి తీయడానికి వేసవి శిక్షణ శిభిరాలు ఎంతగానో ఉపయోగ పడుతాని తహసీల్దార్ సునీత అన్నా రు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో జీహెచ్ఎం భగవాన్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ అడ్డంకి సునీత, ఎంపీడీవో ఇసాక్ హుసేన్, ఎస్ఐ శంషుద్దీన్ హాజరై వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా తహసీల్దార్ సునిత, ఎంపీడీవో ఇసాక్ హుసేన్ మాట్లాడారు కాలాన్ని వృథా చేసుకోకుండా వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినయోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎస్ఐ శంషుద్దీన్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిభిరాల్లే క్రికేటర్ మహమ్మద్ సీరాజ్ లాంటి వాళ్లకు చేయుతనిచ్చాయని పేర్కొన్నారు. శిక్షణ శిబిరానికి 60 మంది విద్యార్థులు హాజరయ్యారని జీహెచ్ఎం భగవాన్రెడ్డి తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఏపీవో లక్ష్మయ్య పాల్గొన్నారు.

## జడ్చర్ల బైపాస్ రోడ్డుకు నితిన్ గడ్కరీ పచ్చజెండా

(మొదటిపేజీ తరువాయి)

శాంతివనం వద్ద జడ్చర్ల బైపాస్ రోడ్డు విషయంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణతో కలిసి వినతిపత్రం సమర్పించామని మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల- హైదరాబాద్ జాతీయ రహదారి నెంబర్ 44 ను, జడ్చర్ల-కల్వకుర్తి జాతీయ రహదారి నెంబర్ 167 తో అనుసంధానం చేస్తూ ఈ బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరామని చెప్పారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహబూబ్ నగర్ జిల్లా కు అతి చేరువలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన జడ్చర్ల లో అరబిందో ఫార్మా, విరిచో పెట్రో కెమికల్స్, హెటిరో, హిందూస్థాన్ అన్ లీవర్ లాంటి సుప్రసిద్ధమైన పరిశ్రమలకు నెలవుగా ఉన్న ఫార్మా సెజ్ కు కూడా కేంద్రమని వారు అన్నారు. నర్సీ మాంజీ యూనివర్సిటీ, స్వామి నారాయణ్ గురుకుల్, ఉడ్ ల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్, శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ లాంటి పెద్ద విద్యా సంస్థలు ఉన్నాయని గడ్కరీకి వివరించారు. దీనితో పాటుగా అలంపూర్ జోగుళాంబ శక్తి పీఠం, మంత్రాలయం, గంగాపురం లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం లాంటి క్షేత్రాలకు వెళ్లడానికి కూడా మహబూబ్నగర్, జడ్చర్ల ప్రధాన రహదారులని అన్నారు. 44 వ నెంబర్ జాతీయ రహదారి, 167 వ నెంబర్ జాతీయ రహదారి తో పాటుగా వనపర్తి- జడ్చర్ల వెళ్లే స్టేట్ హైవే నెంబర్ 23, రైల్వే డబుల్ లైన్ కూడా ఉందని కేంద్ర మంత్రికి మహబూబ్ నగర్, జడ్చర్ల ఎమ్మెల్యే లు తెలిపారు. ఈ రద్దీని నివారించడానికి నేషనల్ హైవే 44, నేషనల్ హైవే 167 ను అనుసంధానిస్తూ 4 కి.మీ. బైపాస్ రోడ్డు నిర్మిస్తే సరిపోతుందని, ఇది జడ్చర్ల ప్రాంత అభివృద్ధిలో మరో మైలురాయి అవుతుందని నితిన్ గడ్కరీకి వివరించారు. కాగా ఈ విషయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని, జడ్చర్ల బైపాస్ రోడ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యేలు వెల్లడించారు.

## రైతన్నలుశాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)



పాటిస్తూ అధిక దిగుబడులు పొందేందుకు ఉద్యాన పంటలపై రైతులు దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్టర్ విద్యాసాగర్ మాట్లాడితే మాట్లాడుతూ రైతులు సేంద్రీయ పచ్చి రొట్టె జీవన ఎరువులను వాడాలని సూచించారు. విపరీతంగా రసాయన ఎరువులను వాడినట్లయితే పంట ఖర్చు పెరగడంతో పాటు చీరపురుగుల ఉధృతి పెరిగి పంట దిగుబడి తగ్గుతుందన్నారు. అనంతరం వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు బలరాం మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకోవడంతో రాబోయే రోజుల్లో వ్యవసాయ ఆధునిక సాంకేతిక పద్ధతులపై శిక్షణ కార్యక్రమాలు ప్రదర్శనలు ఇవ్వనున్నట్టు తెలుపుతూ వాటిని రైతులు సహకరిస్తూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ సైంటిస్టులు ప్రభాకర్ రెడ్డి శైల రామకృష్ణ జిల్లా సహకార సంస్థ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ జిల్లా ఉద్యానశాఖ అధికారి వెంకటేష్ జిల్లా కో-ఆపరేటివ్ మేనేజర్ రఘునాథ్ కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని సంబంధిత అధికారులు మండల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### - కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్నగర్, మేజర్ న్యూస్:** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియో గం చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయిసూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సోమవారం మహబూబ్ నగర్ జిల్లా మూసా పేట్ మండలం చక్రా పూర్ గ్రామం లో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో, తునికిని పల్లి గ్రామం లో గ్రామ పంచాయతీ కార్యాలయం లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ విజయేందిర బోయి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావుతో కలిసి పాల్గొన్నారు.రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. విఫార్మర్ రిజిస్ట్రీ ఆప్ లో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల వివరాలు డిజిటలైజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి పౌరునికి ఆధార్ సంఖ్య లాగా రైతుకు 14 అంకెల విశిష్ట సంఖ్య కేటాయించడం జరుగుతుందని తెలిపారు.86 గ్రామాల్లో నిర్వహించినట్లు,ప్రతి రోజూ 86 గ్రామాల్లో నెలాఖరు వరకు నిర్వహించి రైతు రిజిస్ట్రీ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్ద గ్రామాల్లో 3 రోజులు,చిన్న గ్రామాల్లో 5 రోజులు ఉండి వివరాలు సేకరించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పి.ఎం.కిసాన్,ఇతర పథకాల అమలు కు అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల అర్హుల తుది జాబితా సిద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఏరోజుకు ఆరోజు సర్వే చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ లో పక్కాగా నమోదు చేయాలని ఎంపిడిఓలకు సూచించారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన వాటి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలని పరిశీలన అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా అనర్హులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని, అర్హులను మాత్రమే గుర్తించాలని మండల ప్రత్యేక అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, గృహ నిర్మాణ అధికారి సంగప్ప, గృహ నిర్మాణ ఏ ఈ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి సిమెంట్ అందజేత ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామంలోని లక్ష్మీ చేన్న కేశవ స్వామి గుడి నిర్మాణానికి 150 బస్తాల సిమెంటు ను ఉప్పల చాటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేశారు. నియోజవర్గంలోని దేవాలయాల నిర్మాణానికి తన వంతుగా విరాళం అందిస్తున్నట్లు తెలిపారు, దేవాలయ నిర్మాణానికి సహకరించిన ఉప్పల వెంకటేష్‌కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భీమయ్య, కేశవులు, రవి, మహేష్, ఆంజనేయులు, చెన్నయ్య, మల్లేష్ చిన్నయ్య ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని కలెక్టర్కు ఫిర్యాదు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్.:** ఉప్పునుంతల మండలంలో పెద్దాపురం మొల్గర దుందుభి వాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా ఆపాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త రవీందర్రావు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక మన ఊరు ఆన్లైన్ విధానం ఉన్న స్థానిక ఎమ్మార్వో ట్రాక్టర్ యజమానులకు నేరుగా పర్మిషన్ ఇస్తున్నారు. ఇదేంటి ప్రశ్నిస్తే కలెక్టర్ ఆదేశానుసారం ఇస్తున్నామని చెబుతున్నారు. ఈ విధంగా ఇవ్వడం వల్ల ప్రభుత్వం ఆదాయం కోల్పోతుంది . నిత్యం వందలాది ట్రాక్టర్లు ఇందిరమ్మ ఇండ్ల పర్మిషన్ పేరుతో ఇసుకను తరలించడం వల్ల నదీ పరిసర గ్రామాలకు తాగునీటి కొరత ఏర్పడుతుందని మరియు నిత్యం వందలాది వాహనాలు రోడ్డుపై తిరగడం వలన వాహనాదారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఏకరూప దుస్తులను సకాలంలో అందజేయాలి : ఎంఈఓ సురేష్



**మల్దకల్ మేజర్‌న్యూస్:** మల కల్ మండల మహిళా సమా ఖ్య ఆధ్వ ర్యంలో నిర్వహించ బడే ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులకు అందజేసే ఉచి త ఏకరూప దుస్తుల తయారీ విధానంను సోమవారం మండల విద్యాధికారి జి.సు రేష్, మహిళా సమాఖ్య అధికారి జయన్న ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరమే శ్వరి, ఇంద్ర మహిళా సంఘాల సభ్యులు సునీత ,సంధ్య శారదలు ఏకరూప దుస్తులను రూపొందిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఏకరూప దుస్తులను ప్రభుత్వ నియమాల కనుగుణంగా సరియైన కొలతలతో, కుట్లు మంచిగా వేసి కుట్టాలని సూచించారు. సకాలంలో పూర్తి చేసి పాఠశాలలకు అందజేయాలని సూచించారు.

## కొన్నూరు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్‌లో సమ్మర్ క్యాంప్ నిర్వహించిన ఉపాధ్యాయ బృందం




**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొన్నూర్ గ్రామంలో 15 రోజులపాటు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ నాగరాజు తెలిపారు .నేటి నుంచి 18 వరకు వేసవి శిబిరంలో కమ్యూనికేషన్ స్కిల్స్, డాన్స్ ,ఇండోర్ గేమ్స్ బేసిక్ మ్యాథ్స్ స్కిల్స్ ,ఆర్ట్స్ క్రాఫ్ట్ కంప్యూటర్ మరియు యోగ తదితర అంశాలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏ.శరత్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో శాశ్వత పరిష్కారం

### - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** భూభారతి చట్టంతో రైతులకు భూ సమస్యల శాశ్వత పరిష్కారం ఉంటుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూభారతితో రైతులకు భూ సమస్యలు ఏర్పడకుండా శాశ్వత పరిష్కారం దొరుకుతుందని రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు భారతదేశంలో భూ పంపిణీ కార్యక్రమం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హాయంలోనే అమలు చేశారని గుర్తు చేశారు అందుకే ఈనాటి వరకు దేశ ప్రజలు ఇందిరా గాంధీని గుర్తుపెట్టుకుంటారని అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములను తిరిగి తీసుకోవడం జరిగిందని అన్నారు పాసుపుస్తకం లో ఏదైనా తప్పులు జరిగితే సరిదిద్దుకునేందుకు ధరణిలో ఎలాంటి అవకాశం ఉండేది కాదని అధికారు తప్పు చేస్తే చేసిన తప్పును సరిదిద్దేందుకు రైతులు కోట్ల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొన్నారని వివరించారు రైతుల భూ సంబధిత సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు అదే భూభారతి చట్టంలో రూపాయి ఖర్చు లేకుండా తాసిల్దార్ తప్పు చేస్తే ఆర్డిఓకు ఆర్డిఓకు తప్పు చేస్తే కలెక్టర్ కు అక్కడ కూడా న్యాయం జరగకుంటే సి సి ఎల్ ఏ లేదా క్రిమినల్ కు ఫిర్యాదు చేసుకునే అవకాశం భూభారతి లో కల్పించడం జరిగిందని వివరించారు భూమి రిజిస్ట్రేషన్ చేస్తే ముందుగా సర్వే చేయించి భూమి పట్టాను పాస్ పుస్తకంలో ముద్రించడం జరుగుతుందని అన్నారు ఈ పైలెట్ ప్రాజెక్ట్ ద్వారా భూ సమస్యలను పరిశీలించి రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రాష్ట్ర వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులను తీసుకొచ్చే అవకాశం ఉందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో వనపర్తి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం ఉప తాసిల్దార్ తిలక్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

### - ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి - చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడండి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే అంశంతో అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి ఎన్నో రకాల సహకారాలను అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని, రసాయనాలను తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, అవసరం మేరకు మాత్రమే యూరియాను వాడి ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు. విత్తనాలకుసంబంధించిన రసీదులను భద్రపరిచి కష్ట కాలంలో పంటల నష్టపరిహారాన్ని పొందాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఎన్నో రకాల సబ్సిడీలకు సంబంధించిన విత్తనాలు యంత్రాలు యంత్ర పరికరాలు సరఫరా చేస్తున్నదని వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి జె టి ఏయు డీన్ డాక్టర్ సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, పాలెం వ్యవసాయ అసిస్టెంట్ డీన్ మరియు ప్రొఫెసర్స్ డాక్టర్ బి పుష్పవాణి, డాక్టర్ ఈ సత్యనారాయణ, ఎన్ సుమలత, మండల వ్యవసాయ అధికారి నర్మద, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంద పర్వత రెడ్డి, పిఏ సి ఎస్ డైరెక్టర్ వి.రాజ మహేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ జి రాజేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి రాజ్ కుమార్, మాజీ ఎంపిటిసి వెంకటయ్య గౌడ్, కేశవులు గౌడ్, మాజీ సర్పంచ్ సత్య పాల్ రావు, రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి : సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి



**లింగాల మేజర్ న్యూస్:** విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీస్తే దేశ భవిష్యత్తుకు దోహదపడుతుందని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సోమవారం లింగాలలో ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరాన్ని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి సందర్శించి,తన ఇద్దరు పిల్లలను చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా విద్యతోపాటు సృజనాత్మకత, కళలు, క్రీడలు, జీవన నైపుణ్యాలు నేర్చుకోవడానికి విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి ఇటువంటి క్యాంపులు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వేసవి సెలవుల్లో పిల్లలు ఇంటి వద్ద సమయం వృధా చేయకుండా సమ్మర్ క్యాంపు ద్వారా కొత్త నైపుణ్యాల్లో మెలకువలు నేర్చుకోవాలన్నారు. విద్యార్థి దశలోనే స్వీయ క్రమశిక్షణతో కలిగి ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చునని అన్నారు. ప్రతి ఒక విద్యార్థిలో అనేకమైన నైపుణ్యాలు దాగి ఉంటాయని వాటిని వెలికి తీసి దాన్నే లక్ష్యంగా పెట్టుకొని దానికోసం కృషి చేయాలన్నారు. లక్ష్యం ఎంచుకొని చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీసే ఈ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు వేసవి వినోదాన్ని పంచడం,సరదాగా ఉండడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి వేసవి శిక్షణ శిబిరం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్యూటర్లు పిఈటి అబ్దుల్లా, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పణ



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** ఈరోజు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఐడిఓసి నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ( ఐఎచ్ఆర్ఓ ) ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మారెమ్మకుంట వద్ద మెయిన్ రోడ్ పక్కన ఉన్న సుమారు 0.05 గుంటల ప్రభుత్వ భూమిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా ఆక్రమించిన విషయాన్ని వారు పేర్కొన్నారు. ఆ భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో పాటు, అదే స్థలంలో భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ప్రతిష్టించేలా తగు చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ని కోరారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, "సామాజిక న్యాయానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ప్రతిష్టించడం ద్వారా ప్రజల్లో ప్రజాస్వామ్య, సమానత్వ విలువలను పెంపొందించవచ్చని" తెలిపారు. ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత గంభీరతతో పరిగణించి తగు చర్యలు తీసుకోవాలని సంస్థ ప్రతినిధులు కోరుతోంది. ఈ కార్యక్రమంలో జిటి శ్యామ్ తెలంగాణ స్టేట్ సెక్రటరీ, సి విశ్వం బాబు వనపర్తి జిల్లా ప్రెసిడెంట్, గద్వాల ఆంజనేయులు వనపర్తి జిల్లా వైస్ ప్రెసిడెంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్ల శైలన్ కుమార్ మరియు గంధం నాగరాజు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు
.

## వైభవంగా గ్రామ దేవత అభిషేకం,ప్రత్యేక పూజలు



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** తాడూరు మండల కేంద్రంలో ఈ నెల 7న నిర్వహిస్తున్న శ్రీ రుద్ర సహిత శత చండి మహా యాగ కార్యక్రమంలో భాగంగా సోమవారం తాడూరు గ్రామ బొడ్రాయి దేవతకు ప్రత్యేకంగా పంచామృత అభిషేకాలు నిర్వహించి పూజలు ప్రారంభించినట్లు నిర్వాహకులు పుచ్చా రమ్యకృష్ణ, అనురూప్ శర్మ దంపతులు,సుధాంశ శర్మలు తెలిపారు. పాఠశాల ఆవరణలోని యాగశాలలో ప్రవేశ పూజలు, గణపతి పూజ పుణ్యా వాచనం,కంకణ ధారణ రుత్విక్ వరణం, లక్ష్మీ గణపతి అభిషేకం వేదమంత్ర చరణల మధ్య వేద బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఆఖండ దీపారాధన కార్యక్రమం శత చండి రుద్ర పారాయణం వేద రుత్వికులు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు వేద ఆశీర్వచనం తో పాటు తీర్థ ప్రసాదం, అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.రేపు మంగళవారం ఉదయం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభిషేకము, ఆశ్లేష బలి, వివాహం, సంతానము కొరకు ప్రత్యేకంగా ఆశేష బలి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సందు మల్లయ్య,గోవర్ధన్ రెడ్డి ,కోళ్ల రమేష్ ,అనుపటి శ్రీనివాసులు,వేదార్చకులు చింతపల్లి మురళీధర్ శర్మ,వేద అర్చక బృందం,గ్రామ ప్రజలు,భక్తులు మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ కనబరిచిన ఎస్టీ హాస్టల్ విదార్థులను జిల్లా కలెక్టర్ సన్మానం



**లింగాల, మేజర్ న్యూస్:** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరంచంతగా అత్యధికంగా మార్పులు సాధించిన లింగాల గిరిజన బాలుర వసతి గృహ విద్యార్థులను జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం సన్మానించారు. లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్టి బాలుర వసతి గృహ విద్యార్థులు పదో తరగతిలో సత్తా చాటిన (542/600), సదన్ ప్దీప్ సింగ్ (527/600), యశ్వంత్ గౌడ్ (525/600), చరణ్ (501/600)లను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఫిరంగి మాట్లాడుతూ ఎస్టీ హాస్టల్ లింగాల విద్యార్థి శివ 542 మార్కులు సాధించి లింగాల హైస్కూల్లో మొదటి స్థానం మొత్తంగా లింగాల మండలంలో మూడోస్థానం పొందారని అభినందించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సనాతన బాలస్వామి మాట్లాడుతూ 26 మంది విద్యార్థులకు గాను 26 మందితో 100% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటిడిఓ యాదమ్మ, డిప్యూటీ ఈవో శంకర్, ఏసీఎంఓ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## 7న జిల్లా జూనియర్ సాఫ్ట్ బాల్ బాలుర జట్టుకు ఎంపిక

**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా సాఫ్ట్ బాల్ సంఘమాధ్యాయంలో ఈనెల7వ తేదీన జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో మధ్యాహ్నం 3 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా సాఫ్ట్ బాల్ బాలూర జట్టుకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం సభ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు జి.రాఘవేందర్ బి.నాగరాజు సోమవారం తెలిపారు. ఎంపికలకు 01.01.2008. తర్వాత జన్మించిన క్రీడాకారులు అర్హతలని పేర్కొన్నారు. ఎంపికలకు హాజరై క్రీడాకారులు ఆధార్ కార్డుతో నివేదించాలని సూచించారు. జిల్లా జట్టుకు ఎంపికైన బాలుర జట్టు మంచిర్యాల జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ జూనియర్ బాలుర ఛాంపియన్షిప్ పొట్టి నివేదిస్తామని పేర్కొన్నారు. వివరాలకు 9959016610, 9959220075 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఎన్మనగండ్ల గ్రామ పంచాయతీ ఆవరణలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో,భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం సాయంత్రం 5గంటలకు ఉంటుందని, ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రముఖ మేధావులు, వక్తలు, ఉస్మానియా యూనివర్సిటీ బహుజన ఉద్యమకారులు, హాజరవుతున్నారని, హైదరాబాద్ గోరేటి నాగరాజు కళాబృందంచే ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, జిల్లా, మండల వ్యాప్తంగా ఉన్న బహుజనులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా,విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులుకొల్లూరు విష్ణు తెలిపారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాకు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ స్థానం

### - డిఈవో రమేష్ కుమార్‌ను సత్కరించిన రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రాణా



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలో కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్)తో కూడిన విద్యా బోధనకు 22 పాఠశాలల విద్యార్థుల 100% ఆన్లైన్ నమోదుచేసి రాష్ట్ర స్థాయిలో రాణించినందుకు ఆదివారం హైదరాబాదులోరాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రాణా డిఇఓ రమేష్ కుమార్ ను అభినందించి శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద ఏఐతో కూడిన బోధనకు ఎంపిక చేసిన 22 పాఠశాలల్లో చదువుతున్న 3వ,4వ,5వ తరగతుల 285 మంది విద్యార్థులను ఆన్లైన్ నమోదు చేసి 100% అమలు చేస్తూ ప్రతిభ చాటుతున్న నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచింది. ఆదివారం హైదరాబాదులో డిఇఓల సమావేశంలో నాగర్ కర్నూల్, రంగారెడ్డి, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు విద్యార్థుల్ని 100% అంతర్జాలంతో పాఠ్యాంశాలను బోధించి, విజయవంతంగా అమలు ఉన్నందున ఆయా జిల్లాల డిఇఓలను రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రాణా అభినందించి శాలువాతో సత్కరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్)తో కూడిన విద్యా బోధనలోను రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచేలా కృషి చేసిన సెక్టోరిల్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను డిఇఓ రమేష్ కుమార్ అభినందించారు. ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద ఏఐతో కూడిన బోధన తరగతులతో చేపట్టిన పాఠశాలల విద్యా బోధనతో పాటు వచ్చే విద్యా సంవత్సరంలో మరిన్ని పాఠశాలల్లో అమలు చేసి మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు గణనీయంగా పెంచడంతోపాటు 3, 4, 5 తరగతుల విద్యార్థులు తెలుగు బాగా చదివేలా, గణిత శాస్త్రంలో పట్టు సాధించేలా కృత్రిమ మేధ బోధనలు విద్యార్థులు తల్లిదండ్రులను బాగా ఆకట్టుకున్నాయని తెలిపారు. ఏఐ తరగతుల బోధనలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరుగుతుందని డిఇఓ రమేష్ కుమార్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం




**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని లయన్స్ సేవా భవనంలో పాలమూరు కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో విజన్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి తెలిపారు. సోమవారం కంటి వైద్య శిబిరంలో భాగంగా సుమారు 60 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా.. అందులో 40 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి, వారిని పాలమూరులోని రాంరెడ్డి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కోసం తరలించామని అన్నారు. వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించడంతోపాటు ఉచిత మందులు అందించడం జరుగుతుందని అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే వేలాదిమందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్, సభ్యులు మామిళ్ల పృథ్వీరాజ్, కంటి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాతలు విద్యార్థులే

### - వ్యక్తిత్వ వికాస నిపుణుడు వెంకట్ రెడ్డి - ముగిసిన సైన్స్ వేసవి శిక్షణా శిబిరం




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సమాజ నిర్మాతలువిద్యార్థులేనని వారు తలుచుకుంటే సమాజ గతినే మార్చగలరని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు విద్యావేత్త వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం వాగ్దేవి కళాశాలలో డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ల్యాబ్ ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ వేసవి శిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ,ఎంతోమంది మహనీయులు సమాజానికి మేలు చేసి తరగని కీర్తిని సంపాదించారని అలాంటివారి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పుట్టడం సాధారణమే కావచ్చు కానీ మరణం మాత్రం చరిత్ర సృష్టించేదిగా ఉండాలన్నారు. చరిత్ర సృష్టించే అవకాశం కేవలం మనుషులకు మాత్రమే ఉందని దానిని సద్వినియోగం చేసుకొని సెలబ్రిటీలుగా మారాలన్నారు. వేసవి శిక్షణ శిబిరం విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగించిందని ఇదే ప్రేమతో తమ లక్ష్యం కోసం ముందుకు సాగాలన్నారు .పన్నెండు రోజులపాటు జరిగిన వేసవి శిక్షణా శిబిరం తమకు ఎంతో ప్రేరణ నిచ్చిందని భవిష్యత్తులో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తామన్నారు. సైంటిస్టులతో మాట్లాడడం సైన్స్ ప్రయోగాలు చేయడం చర్చల్లో పాల్గొనడం సాంస్కృతిక కార్యక్రమాల్లో కళానైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు అవకాశం లభించడం తమకెంతో ఆనందం ఇచ్చిందని విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ల్యాబ్ పక్షాన జ్ఞాపికలను సర్టిఫికెట్లను విలువైన పుస్తకాలను బహుమతులను అందజేశారు. డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీధర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది .కలాం ల్యాబ్ అధ్యక్షులు జనార్ధన్ ,కార్యదర్శి శ్రీనివాస్ ,ల్యాబ్ కమిటీ సలహాదారు కరుణాకర్ గౌడ్ ,నాగర్ కర్నూల్ జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ ,ల్యాబ్ కమిటీ సభ్యులు తొగుట అనురాధ ,సురేఖ ,మహిపాల్ ,శేఖర్ ,మీడియా కమిటీ కోఆర్డినేటర్ గుముడాల చక్రవర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ లను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోండి



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** భారత రాష్ట్ర సమితికి చెందిన ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి నాయకులు సోమవారం జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు, భూత్పూర్ సిఐ రామకృష్ణ, స్థానిక పోలీస్ స్టేషన్ లో ట్రైనింగ్ ఎస్సై కావలి బాలరాజుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కోట రాములు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పర్దిపూర్ కు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన, ఎర్నాల గేటు వద్ద రోడ్డుకు పక్కల, పర్కాపూర్ కు వెళ్లే రోడ్డు ప్రక్కన ఇనుప రాడ్లతో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను పెట్టామన్నారు.శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వాహనాలతో ఇనుప రాడ్ల రాడ్లకు తగిలించి ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని ఈ సంస్కృతి మంచి పద్ధతి కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు . ఇలాంటి పరిణామాలు గ్రామాలలో ప్రశాంత వాతావరణాన్ని భంగం చేసినట్లు అవుతుందన్నారు.ఈ ఫ్లెక్సీలను ధ్వంసం చేయడంలో అధికార పార్టీల నేతలు పనేనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఇలాంటి వాటితో ప్రతిపక్ష పార్టీల నేతల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచి ఎండగడతామన్నారు.మేము ఎప్పటికైనా గులాబీ జెండా నీడలో పనిచేసే సైనికులమని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పనిచేసిన గులాబీ దండు ఉద్యమకారులమైన తమపై ఇలాంటి ఘటనలు ప్రభావితం చేయలేవని గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి జిల్లా మాజీ సభ్యులు కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు మోహన్ గౌడ్, రవీందర్ రెడ్డి, రఘువర్ధన్ గౌడ్, నాయకులు వట్టెం రాము, అజయ్ కుమార్ రెడ్డి ,సాయిలు యాదవ్, ఎంకుల్ ,కావలి రాజు, కురుమూర్తి, రియాజ్, రవి, మహమూద్, మోహన్, కురుమూర్తి గౌడ్, వహీద్, ఇబ్రహీం ,శేఖర్ ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపల్లిలో ఘనంగా పోచమ్మతల్లి బోనాలు



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని మర్రిపల్లిలో పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ పునః నిర్మాణంలో భాగంగా సోమవారం గ్రామస్థులు పోచమ్మతల్లితో పాటు గ్రామ దేవతలకు బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థుల ఆధ్వర్యంలో మహిళలు అలంకరించిన బోనం కుండలను నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుళ్ల నడుమ ఊరేంగింపు, నృత్యాలతో పోచమ్మతల్లి దేవాలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇతర ప్రాంతాల నుండి బంధువులు రావడంతో మర్రిపల్లిలో పండగ వాతవరణం నెలకొంది. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, భక్తులు, యువతి యువకులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ క్రీడా శిబిరం ప్రారంభం



**గుండుమాల్ మేజర్‌న్యూస్:** గుండుమాల్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల మైదానంలో నారాయణపేట జిల్లా అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు గుండుమాల్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి సురేష్ రెడ్డి మరియు జిల్లాఅథ్లెటిక్స్ సెక్రెటరీ రమణ సోమవారం నావేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బిజెపి అధ్యక్షుడు రాములు, అథ్లెటిక్స్ శిక్షకులు రాఘవేందర్ రెడ్డి, సాయి కుమార్ గ్రామస్తులు రాజప్ప గౌడ్, అనిల్, శివ లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి : ఎంఈఓ సి శ్రీనివాస్ రెడ్డి




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని మండల విద్యాధికారి సి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో576 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన కేకే రెడ్డి పాఠశాల విద్యార్థి సి హెచ్ సిరిని మండల విద్యాధికారి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి అనుకున్న లక్ష్యాలను సాధించి తమ తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రిన్సి పాల్స్ కార్తీక్ కుమార్, బాలు ఉపాధ్యాయులు ఎండిపాషా, కిషోర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నిరసన



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరు చేస్తున్న ఇండ్లలో అవతవకలు జరిగావని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నరసింహులు గౌడ్ మాట్లాడుతూ పట్టణంలోని 10 వార్డులలో ఇందిరమ్మ ఇండ్లను అనర్హులకు కేటాయించారని ఆరోపించారు. పట్టణంలో ప్రతి వార్డులలో ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని వారిని గుర్తించకుండా కేవలం అధికార పార్టీకి చెందిన వారికే గుర్తించడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు లబ్ధిదారులను గుర్తించడంలో పారదర్శకంగా ఉండాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ రవిబాబు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిన్న బాలరాజు, అబ్రహం, మాజీ కౌన్సిలర్ రాజకుమార్, రమేష్ ముదిరాజ్, శేఖర్, షంషీర్, శ్రీనివాసులు, బాలరాజు, అలీ, రఘు పాల్గొన్నారు.

# వడ్లు కొనాలని జాతీయ రహదారి మీద రైతుల రాస్తారోకో

## - మద్దతుగా సీపీఎం నాయకులు





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి రైతులు గత వారం రోజులుగా కొనుగోలు కేంద్రాలలో దొడ్డు రకం వరి ధాన్యాన్ని కుప్పలుగా వేసుకొని కాటాలు అయినప్పటికీ లారీలు రాకపోవడంతో కొంతమంది అన్నసాగర్ రైతులు కోస్గి మిల్లుకు తమ సొంత కిరాయిలు పెట్టి ట్రాక్టర్ ల ద్వారా తీసుకుపోయినప్పటికి రెండు రోజులు వేచి ఉన్నా ధాన్యాన్ని వేసుకోలేదు. అక్కడి నుండి దామరగిద్ద మండలం కాన్కుర్తి శివారులో గల మార్కెట్ గోదాంలో నిల్వ చేసుకుంటారు అనే ,సమాచారం తో ఆదివారం ఉదయం నుండి తెలంగాణ కర్ణాటక సరిహద్దులో గల రోడ్డు మీద క్యూ కట్టి రెండు రోజులు అవుతున్న సంబంధిత అధికారులు కానీ మిల్లర్లు ఎవరు కూడా పట్టించుకోక పోవడం తో విషయం తెలుకున్న సీపీఎం జిల్లా నాయకులు గోపాల్, అంజిలయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్ గౌడ్ రైతులకు మద్దతుగా జాతీయ రహదారి మీద రైతులతో కలిసి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు గోపాల్ మాట్లాడుతూ అరుగాలం కష్టపడి ధాన్యాన్ని పండిస్తే ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి ఇక్కడ ట్రాక్టర్ లలో ఉన్నా ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు రాస్తారోకో విరమించేది లేదని స్పష్టం చేశారు. పౌరసరఫరాలా జిల్లా మేనేజర్ సైదులు, డి ఎస్ ఓ బాల్ రాజ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రైతుల దగ్గర కు వచ్చి ఇక్కడ ఉన్నటువంటి దాదాపు నూటయాభై కి పైగా ఉన్నా ట్రాక్టర్ ల ధాన్యాన్ని మండలంలో ఉన్నా మిల్లుల దగ్గర తాత్కాలికంగా ధాన్యం సేకరించ్చేటట్లు మిల్లార్లను ఒప్పించి రైతులకు స్పష్టమైన హామీ ఇవ్వడంతో రైతులు రాస్తా రోకో విరమించారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు లాలప్ప, చెంద్రప్ప, నారాయణ, రైతులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత కోసం యువత ఐక్యంగా పోరాడాలి





**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రస్తుతం దేశంలో అనేక రుగ్మతలు పెచ్చురెలుతున్నాయని దేశ సమగ్రత కోసం యువత ఐక్యంగా పోరాడాలని ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. సోమవారంషహీద్ భగత్ భగత్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మక్తల్ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంకృష్ణ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అధ్యక్షత వహించగా విగ్రహావిష్కర్త ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్, ముఖ్యఅతిథి గుమ్మడి నరసయ్య ఇల్లందు మాజీఎమ్మెల్యే, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్య వక్త కేజీ రామచందర్ సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ కేంద్ర నాయకులు, కే సూర్యం టియుసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బి రాము సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి లు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ మాట్లాడుతూదేశ సామాజిక పరిస్థితుల్లో భగత్ సింగ్ స్థాపించినటువంటి నవ జవాన్ సభ క్రియాశీలకు పాత్ర వహించిందన్నారు. దేశ రుక్మతలను తన విద్యార్థి లోకంతో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిచ్చారు. 1920, 30లో దేశంలో పుట్టుకొచ్చినటువంటి కేరళ నారాయణ గురు తమిళనాడులో పెరియార్ సమకాలిన ఉద్యమాల ప్రస్తావన చేశారు. భగత్ సింగ్ ఆశయాన్ని మనమంతా తీసుకుపోవాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ బ్రిటిష్ వారి దుర్మార్గానికి బలైన త్యాగమూర్తి భగత్ సింగ్ అనే అన్నారు. ఈ దేశ సమాజానికి ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు బ్రిటిష్ సామ్రాజ్యవాద పతనానికి తను ప్రాణ త్యాగం చేశారని అన్నారు దేశ స్వాతంత్రం ఎలా ఉందో కనపడట్లేదని ప్రశ్నించారు. పేదరికం పోవాలని సమ సమాజం కావాలన్న వారిపై దాడిని ఏమనాలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ మూడు చట్టాలు నూతన మార్కెట్ విద్యా వేదానం కార్మిక వర్గం కు వ్యతిరేకంగా కాలరాశి చట్టాలు వారికోసం పోరాడే వారిపై ఎదురు దాడి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరణ గురి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిడిఎస్యు, పివైఎల్ నాయకులు కిరణ్ భాస్కర్ శారదా వై రాజు ఆనంద్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పదిలో విద్యార్థుల అద్భుత విజయం : శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో స్థానిక శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. సాంఘిక శాస్త్రంలో నూటికి నూరు మార్కులు, గణితంలో 99 మార్కులు సాధించిన విద్యార్థులను స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీహరి విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయం పాఠశాలకే కాకుండా వారి తల్లిదండ్రులకు, గురువులకు కూడా గర్వకారణమన్నారు. మున్ముందు కూడా ఇదే స్ఫూర్తితో రాణించి, మక్తల్ పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి కే ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు బాలకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రవికుమార్, మార్కెట్ డైరెక్టర్ సలాం, రంజిత్, శ్రీనివాసులు, పాఠశాల కరస్పాండెంట్ డి.వి. చారి, విజయ్ భాస్కర్ రెడ్డి, సతీష్, అబ్రేష్, ఫయాజ్, కౌశిక్, మంచి మార్కులు సాధించిన విద్యార్థులు నాజియా, రవిరత్నం, చంద్రహాస్, వైష్ణవి, వాసవి, మధుప్రియ, విష్ణు, శివకుమార్, లక్ష్మి, విజయలక్ష్మి, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను అందరూ కొనియాడారు.

# సిపిఐ వందేళ్లుగా ప్రజల పక్షమే: జిల్లా కార్యదర్శి విజయరాములు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సిపిఐ వందేళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. రేపల్లి మండలం నాగపూర్ లో మేడే వారోత్సవాల సందర్భంగా సిపిఐ అరుణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ.. 1925లో ఆవిర్భవించిన సిపిఐ 2024 డిసెంబర్ కు వందవ సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర గల పార్టీ దేశంలో సిపిఐ తప్ప మరొకటి లేదన్నారు. సిపిఐ కి పదవులు అధికారం ముఖ్యం కాదనిప్రజల గొంతుకగా పోరాటమే ముఖ్యమన్నారు. అందుకే వందేళ్లయిన సిపిఐ దేశంలో సజీవంగా ఉందన్నారు. ఎన్నో పార్టీలు పుట్టి కాలగర్భంలో కలిసిపోయాయి అన్నారు. ప్రపంచంలో కష్టజీవులు ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందన్నారు. ఒకప్పుడు నాగపూర్ లో 170 మంది సభ్యత్వంతో సిపిఐ బలమైన పార్టీ గా ఉండేదని , వివిధ కారణాల వల్ల గ్రామంలో ఉనికి కోల్పోయిందన్నారు. మళ్లీ పూర్వ వైభవం తెచ్చేందుకు సీనియర్ జూనియర్ నాయకులు ముందుకు వచ్చి సిపిఐ జెండాను ఏర్పాటు చేయటం, ఈరోజుఆవిష్కరించుకోవటం గొప్ప విషయం అన్నారు . గ్రామంలో అత్యధికలను పార్టీలోకి తీసుకువచ్చి పూర్వ వైభవం తేవాలన్నారు. సిపిఐ వనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్ సీనియర్ నాయకులు జె చంద్రయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర నేత సురేష్, స్థానిక నేతలు టి శేఖర్, అంజన్న, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పదవ తరగతి స్నేహితులు



**పెద్దమందడి మేజ ర్ న్యూస్ :** 2004-05 సంవత్సరం 10వ తరగతి స్నేహి తులు తనతో పాటు చదువుకున్న అల్వాల భీముడు అనే స్నేహితుడు గుండెపోటుతో తిరిగిరాని లోకాలకు వెళ్ళినందుకు చాలా బాధపడుతూ తన కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిస్తూ తన స్నేహితుడైన భీముడు కుటుంబానికి 60000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 2004-05 పదవ తరగతి స్నేహితులు రవి కుమార్ యాదవ్, యోగి చారి, శంకర్ నాయక్, గణేష్, మహేష్, రాజేందర్ గౌడ్, రాజన్న, తిరుపతయ్య, రవీంద్రరెడ్డి, మల్లేష్, వెంకటయ్య ,రాజేశ్వరి, శిరీష, తదితరులు పాల్గొన్నారు భీముడు భార్య పిల్లలు తన భర్త అయినా పదవ తరగతి సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజావాణికి"నాలుగు"ఫిర్యాదులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నాలుగు(రెవిన్యూకు సంబంధించి 3,పంచాయతీరాజ్‌కు సంబంధించి 1) ఫిర్యాదులు వచ్చినట్లు, ఎంపీడీఓ జయరాం నాయక్,తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపిడిఓలు మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను త్వరలోనే పరిష్కరిస్తామని, ప్రజలు ప్రజావాణిని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (53) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎస్పీ టి. శ్రీనివాస రావు

**గద్వాల మేజర్ న్యూస్:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణి ద్వారా బాధితుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. సోమవారం ప్రజావాణి పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని, బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులలో చీటింగ్‌కు సంబంధించి -02 పిర్యాదులు. భూ వివాదాలకు సంబంధించి -01 పిర్యాదు. గడ్డివాము కు నిప్పు అంటుకోవడం పై అనుమానాలు ఉన్నాయని -01 ఇతర అంశాలకు సంబంధించి - 04

## ప్రజావాణికి 65 దరఖాస్తులు : కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడు మృతి కేసు నమోదు : ఎస్ఐ మాధవరెడ్డి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని అశోక్ థియేటర్ వద్ద వృద్ధుడు మృతిచెందారు. ఎస్సై తెలపిన వివరాలు వంగూరు మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు శంకరప్ప గత పది సంవత్సరాల నుండి కల్వకుర్తి పట్టణంలో బిక్షాటన చేస్తూ జీవించేవాడిని తెలిపారు, అనారోగ్యం కారణాలవల్ల సోమవారం సాయంత్రం ఐదు గంటలకు మృతి చెందారని చుట్టుపక్కల వారు ఇచ్చిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందిని పంపించడం జరిగిందని తెలిపారు, వృద్ధుడు బంధువుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

## కార్మికుల పక్షాన ఉంటూ వారి రక్తంతో తడిసిన జెండనే, ఎర్రజెండా, నాగపూర్ గ్రామంలో సిపిఐ జండా ఆవిష్కరణ



**రేవల్లి మేజర్ న్యూస్ :** ప్రజా పోరుబాటలో, ప్రజా సేవలో ఉంటూ కార్మికులకు అండగా సీపీఐ పార్టీ ఇటు పల్లెల్లో,అటు పట్టణాల్లో నిరంతరం తన వంతు పోరాటాలు చేస్తూనే ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. 'మే' డే దినోత్సవ సందర్భంగా సోమవారం నాగపూర్ గ్రామంలో వనపర్తి జిల్లా సీపీఐ పార్టీ ముఖ్యనేతల ఆధ్వర్యంలో సిపిఐ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం లక్షలాది మంది కార్మికులు చికాగో నగరంలో రోడ్లపైకి వచ్చి నిరసన చేస్తే, వారిపై పెత్తందారుల వర్గం కాల్పులు చేపట్టడంతో కార్మికుల రక్తంతో తడిసిన జెండా ఎర్రజెండన్నారు. అవినీతి పాలకులకు వ్యతిరేకంగా పేద ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వారి శ్రేయస్సు కోసం నిరంతరం పోరాటం చేయడమే సీపీఐ లక్ష్యమని తెలిపారు. అనంతరం తెలంగాణ మెడికల్ కాంట్రాక్టర్ యూనియన్ ఏఐటీయూసి కార్యదర్శి సురేష్, రేవల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. హాస్పిటల్ కార్మికులను పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించి కనీసం 26వేల వేతనం చెల్లించాలన్నారు. గత కొన్ని నెలలుగా జీతాలు రావడం లేదని, వారికి పెండింగ్ జీతాలు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. ఈ పతాక ఆవిష్కరణలో వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్,సురేష్, చంద్రయ్య, శేఖర్, ఆంజనేయులు, హరీష్, నాగరాజు కోటయ్య చంద్రం తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్ పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణికి 32 ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగ తిన పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు ఇతర శాఖలకు సంబంధిం చినవి 32 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో రామచందర్ వివిధ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు:



**కోస్గిమేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ యోగేశ్ గౌతము ఆదేశాలతో పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని నార్కోటిక్స్ బృందం కానిస్టేబుల్ విజయకుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని కిరాణం షాపులు,వ్యవసాయ తోటలలో జగిలాలతో తనిఖీలు చేశారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా కోస్గి పట్టణంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో,పాన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి కానిస్టేబుల్ విజయ్ కుమార్, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : ప్రజావాణికి 83 ఫిర్యాదులు

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 83 ఫిర్యాదులు అందాయి. అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ మొదటి దశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు మార్క్ ఔట్ చేసి గ్రౌండింగ్ చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. రెండవ దశలో వెరిఫికేషన్ పూర్తి చేసిన వాటికి మంజూరు ఇస్తున్నట్లు తెలిపారు.ఇంకా మంజూరు కు పంపని జాబితా పంపిస్తే జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదం తీసుకుని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఎం.ఎస్. ఓ లు ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం తుది జాబితా బ్యాంకర్ లకు పంపించి ఈ నెల 15 లోగా పంపించాలని ఆదేశించారు.వేసవి లో త్రాగు నీటి సమస్య పై కూడా దృష్టి పెట్టాలని అన్నారు.సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జెడ్పి సీఈవో వెంకటరెడ్డి, డి ఆర్ డి ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# చికాగో అమరుల స్ఫూర్తితో పోరాడాలి: రమేశ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని దినం, పనికి తగ్గ వేతనం కోసం పోరాడి అమరులైన కార్మికుల స్ఫూర్తితో కేంద్రం తెచ్చిన లేబర్ కోడుల రద్దు కై పోరాడాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్ పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల్లో భాగంగా గోపాల్పేట మండలం ఏదుట్ల లో సిపిఐ అరుణ పతాకాన్ని గ్రామ శాఖ కార్యదర్శి కురుమూర్తి ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. దేశంలో కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రం ఒక్క కలం పోటుతో 4 లేబర్ కోడలుగా మార్చిందన్నారు. 4 కోడులు కార్మికుల పాలిట ఉరితాళ్లుగా మారా యన్నారు. లేబర్ కోడుల వల్ల కార్మి కులు సంఘం పెట్టుకునే హక్కు ,సమ్మె చేసే హక్కు, పనికి తగ్గ జీతం అడిగే హక్కు, 8 గంటల పని దినం లేకుండా పోయిందన్నారు. 139 ఏళ్ల క్రితం చికాగో అమరుల పోరాటం ఫలితంగా సాధించిన 8గంటల పని దినాన్ని నరేంద్ర మోడీ 12 గంటలకు పెంచారన్నారు. కార్మికుల శ్రమను సంపన్నులకు దోచి పెట్టేందుకు నరేంద్ర మోడీ కంకణం కట్టుకున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతోందని కార్మిక లోకం పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్మిక కర్షక యువత మహిళ విద్య ఉద్యోగ వర్గాల హక్కుల సాధనకు సిపిఐ లో చేరాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు జె.చంద్రయ్య, గోపాలకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, స్థానిక నాయకులు కురుమూర్తి,కరీం, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిని కిడ్నాప్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి - డి.ఎస్.పి వెంకటేశ్వర్లకు కెవిపిఎస్ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ పట్టణానికి చెందిన దళిత యువకుడు ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయిని ఉదయం 8 గంటలకు కిడ్నాప్ చేసిన వారిపై, ఎస్సీ ఎస్టీ కేసు కిడ్నాప్ కేసు నమోదు చేసి, తిరిగి అమ్మాయిని రప్పించాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో డీఎస్పీ వెంకటేశ్వర్లకు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ పట్టణంలోని శివశక్తి నగర్ కు చెందిన దళిత యువకుడు నరేష్ (27)ఆంధ్రాకు చెందిన అమ్మాయి దివ్య చౌదరిని (26)మార్చి 2న ప్రేమించి పెళ్లి చేసుకుని పట్టణంలోని శివశక్తి నగర్ లో ఉంటున్నారని తెలిపారు . అమ్మాయి కి సంబంధించిన బంధువులు ఉదయం 8 గంటలకు అమ్మాయిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని తెలిపారు.అమ్మాయికి ప్రాణ హాని తలుపెట్టే అవకాశం ఉన్నందున వెంటనే వారికి రక్షణ కల్పించి, దివ్య ను తిరిగి రప్పించాలని కోరారు. డీఎస్పీ స్పందిస్తూ మంగళవారం ఉదయం పోలీసులను పంపిస్తామని, కిడ్నాప్ చేసిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పట్టణ కార్యదర్శి మల్లెల మాణిక్యం రాజు ఎం కురుమయ్య ఆది విష్ణువర్ధన్ ఉన్నారు.

## ప్రమాదవశత్తు ట్రాక్టర్ క్రింద పడి బాలుడు మృతి



**రేవల్లి మేజర్ న్యూస్ :** అదుపుతప్పి ట్రాక్టర్ మధ్య చక్రాల క్రింద పడి బాలుడు మృతి చెందిన సంఘటనను ఆదివారం రాత్రి కేశంపేట గ్రామంలో జరిగింది. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం ప్రకారం కేశంపేట గ్రామానికి చెందిన కురువ శంకరయ్య లక్ష్మీ దంపతులకు ఐదుగురు సంతనం గలరు. నలుగురు కుమారులు ఒక కూతురు కాగా, మూడవ కుమారుడు భరత్ (కట్టాప్ప) 12 సం, తో కలిసి శంకరయ్య ఆదివారం సాయంత్రం తమ పొలం దగ్గర ఉన్న వరి కుప్పలపై కవరు కప్పడానికి వెళ్లారు, కానీ ధాన్యం వద్దనే తండ్రి శంకరయ్య అక్కడే ఉండిపోయాడు. భరత్ మాత్రం తమ సొంత ట్రాక్టర్ పై బంధువుల వెంట ఇంటికి వెళుతుండగా, మార్గ మధ్యలో ఎదురుగా వేరే ట్రాక్టర్ రావడం చూసి భరత్ వాళ్ళ ట్రాకర్ నడుపుతున్న డ్రైవర్ హఠాత్తుగా బ్రేక్ వేయడంతో, ట్రాక్టర్ పై ఉన్న భరత్ అదుపుతప్పి చక్రాల కింద పడి రోడ్డు ప్రమాదానికి గురయి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన భారత్ ను వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు, వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కానీ తీవ్ర గాయలతో ఉన్న భారత్ అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. కొడుకు మరణ వార్త విని తల్లిదండ్రులు బాధతో విలపించడం స్థానికులను కలిసివేసిందని, ప్రభుత్వం బాధ్యత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెక్కర గ్రామానికి చెందిన ముడివెంటి బాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. సోమవారం బెక్కర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన అనుచరుల ద్వారా తక్షణ సాయంగా ఐదు వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, బెక్కర గ్రామ నాయకులు పరశురాములు, వీరయ్య, కేశవులు, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## రమణారెడ్డి మృతి బాధాకరం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతల వెంకట రమణారెడ్డి సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం రమణారెడ్డి భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు, రమణారెడ్డి ఆకస్మిక మరణం బాధాకరమని, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని అన్నారు, ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మాజీ జడ్పీటీసీ భౌతిక దేహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** మూసాపేట మండల కేంద్రానికి చెందిన ఉమ్మడి అడ్డాకుల మండల మాజీ జడ్పీటీసీ సభ్యురాలు విద్యావతమ్మ ఆదివారం చనిపో వడంతో సోమవారం దేవరకద్ర శాసనస భ్యుడు జి. మధుసూదన్ రెడ్డి మూసాపేటలో విద్యావతమ్మ స్వగృహంలో మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఉమ్మడి అడ్డాకుల మండలానికి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. నివాళులు అర్పించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ జగదీష్, డీసీసీ కార్యదర్శి విజయమోహన్ రెడ్డి, మూసాపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శెట్టి శేఖర్ ఉన్నారు.

## ఘనంగా జగద్గురు ఆది శంకర చార్యుల జయంతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్ ఆధ్వర్యంలో సోమవారం దేవుజి నివాసంలో జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆది శంకర చార్యుల కు అత్యంత ఘనంగా పంచామృత అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమంలో స్వామి శాంతానంద పురోహిత్ జగద్గురు ఆది శంకరాచార్యుల వారి జీవిత చరిత్రను ప్రవచన రూపకంగా తెలియ జేసి భక్తులకు అనుగ్రహ ఉపదేశం చేశారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్ ఆదర్శ్ సురభి




**గోపాలపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూభారతి రెవెన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులను సాధ్యమైనంత వరకు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మండలంలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు ను సందర్శించి పరిశీలించారు మొత్తం వచ్చిన దరఖాస్తులు ఏ రకమైన దరఖాస్తులు వచ్చాయో పరిశీలించారు చెన్నూరు గ్రామంలో మొత్తం 36 దరఖాస్తులు జయన్న తిరుమలాపురం గ్రామంలో 25 కలసి 65 దరఖాస్తులు స్వీకరించినట్లు తాసిల్దార్ పాండు వివరించారు అందులో సక్సెషన్ 18 మిస్సింగ్ సర్వే 2 పెండింగ్ కొటేషన్ ఒకటి డిజిటల్ సైన్ 1 ఎక్సెంట్ వేరియేషన్ రెండు నేమ్ కరెక్షన్ 5 పార్ట్ బి వన్ అసైన్డ్ పట్టా మూడు ఇతరములు 28 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు దీంతో కలెక్టర్ స్పందిస్తూ సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేయాలని సక్సెషన్ కు సంబంధించి వెంటనే నోటీసులు జారీ చేయాలని సూచించారు కుటుంబ సభ్యుల ధృవ పత్ర లకు ఒక మీసేవ సిబ్బందిని సిస్టంతో పాటు మీ వెంట కూర్చోబెట్టుకొని త్వరగా అయ్యేటట్లు చూడాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం గోపాల్పేట తాసిల్దార్ పాండు తహసీల్దార్ రాజు డిటి తిలక్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది ఉన్నారు

## హైనా దాడిలో లేగదూడ మృత్యువాత



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** హైనా దాడిలో లేగదూడ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. యన్మన్ గండ్లకు చెందిన బ్యాగరి శ్రీనివాసులు రోజూ మాదిరిగా తన వ్యవసాయ క్షేత్రంలో పశువులను కట్టేసి ఇంటికి వచ్చాడు. ఉదయం పశువుల పాకకు చేరుకోగా ఒక లేగదూడ చనిపోవడం గమనించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా, ఎఫ్ఆర్ఓ ఎండి ఖమాలుద్దీన్ బృందం వచ్చి పరిశీలించి ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ హైనా లేగదూడపై దాడి చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడించారు. రైతుకు నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తామని ఆయన అన్నారు.

## ఆర్ అండ్ బి రోడ్డు పైనవాకింగ్ వెళ్తే మోటార్ సైకిల్ ఢీ కొట్టడంతో మహిళా మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఆర్ అండ్ బి రోడ్డు పైన వాకింగ్ కు వెళ్తున్న ఓ మహిళను గుర్తుతెలని మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నర్సింగయ్య పల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని నరసింగపల్లి గ్రామంలో ప్రతిరోజు ఉదయము సుగుణమ్మ అనసూయమ్మ లతోపాటు మరో కొంతమంది రోడ్డు పైన రోజు వాకింగ్ చేస్తూ ఉండేవారని అయితే సోమవారం ఉదయం రోజు మాదిరే సుగుణమ్మ (62) అనసూయమ్మ లు కలిసి వాకింగ్ వెళ్లుచుండగా డిగ్రీ కళాశాల సమీపంలో వెనక నుండి షేక్ కాజా అనే వ్యక్తి బైక్ తో అతివేగంగా వచ్చి సుగుణమ్మ అనుసూయమ్మలకుఢీకొట్టగా ఇద్దరు కింద పడ్డారు అయితేవెంటనే అదే సమయంలో మరొక గుర్తు తెలియని వ్యక్తిమోటార్ సైకిల్ పై అతివే గంగా వచ్చి కింద పడిన సుగుణమ్మను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందగా అనసూయమ్మకు మోకాళ్ళకు బలమైన గాయాలు అయ్యాయి అని ఎస్సై తెలిపారు భర్త ప్రతాపరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు మృతురాలికి ఒక కూతురు ఉన్నట్లు తెలిపారు.

## యువతి అదృశ్యం కేసు నమోదు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఇంటినుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని పోమాలలో చోటు చేసుకుంది. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం,మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన కొండనోల్ల యాదమ్మ(35)గత ఫిబ్రవరి నెల 28న ఎవ్వరికి చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్లి,ఆమె ఈరోజు వరకు తిరిగి ఇంటికి రాలేదని,మాకు తెలిసిన వారిని,బంధువుల,దగ్గర ఎంత వెతికినా ఆచూకీ లభించలేదని,సోమవారం యాదమ్మ తమ్ముడు నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## 4 కిలోల క్యాన్సర్ కణితి తొలగించిన గీత హాస్పిటల్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మహిళ గర్భం నుండి 4 కిలోల క్యాన్సర్ కణితి తొలగింపులో విజయం చేధించారు. దామరగిద్ద కు చెందిన ఉశంతమ్మ అనే మహిళా గత కొన్ని నెలలు గా కడుపులో ఉన్న 4 కిలోల క్యాన్సర్ కణితి తో బాధపడుతూ గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ లో వైద్యులను సంప్రదించగా మహబూబ్ నగర్ కు చెందిన ప్రఖ్యాత క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు రాజ్ కుమార్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ స్త్రీ వైద్య నిపుణురాలు గీత ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్స తో ఆ మహిళా గర్భంలో గల 4కి లోల క్యాన్సర్ కణితిని తొలగించారు ఈసందర్భంగా పట్టణ ప్రముఖులతోపాటు ఉసేనమ్మ కుటుంబికులు బంధువులు పలువురు ఆపరేషన్ చేసి కణితిని విజయ వంతంగ తొలగించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జాన్ వెస్లీ



**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు ఇటీవల రైలు నుంచి పడి మృతి చెందిన భరత్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పరామర్శించారు. అమరచింత మున్సిపాలిటీలోని జాన్ వెస్లీ మిత్రుడైన సురేందర్ రెడ్డి కుమారుడు భరత్ కుమార్ రెడ్డి రైలు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన సంఘటన జరిగింది. జాన్ వెస్ మిత్రుని స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈ సంఘటన చాలా బాధాకలిగించిందని కుటుంబ సభ్యులు ఎవరు ధైర్యాన్ని కోల్పోద్దని కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం చెప్పాడు. స్నేహితుడు సురేందర్ రెడ్డిని ఓదార్చి ఘటనకు చెందిన పూర్వపరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న గ్రామస్తులతో కొద్దిసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు, రాష్ట్ర కార్యదర్శి తో పాటు సిపిఎం నాయకులు గోపి, రాజు, బుచ్చన్న, అజయ్, ఆర్యన్ రమేష్, బి వెంకటేష్, రవి తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 32 వ వార్డుకు చెందిన కీ” శె డా” ఏషమోని రవి కుమార్ (యం బి బిఎస్ ఎం డి ఫొరెంజిక్ ) అనారోగ్యంతో మరణించడం జరిగింది . ఇట్టి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణం 28 వ వార్డుకు చెందిన కీ” శె గుడి బండ ఎల్లా రెడ్డి ( రిటైర్డ్ మున్సిపల్ మేనేజర్) రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పులమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి గులం ఖాదర్ రవి ప్రకాష్ రెడ్డి చిట్యాల రాము వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుంధుబికి దిక్కు ఎవరు ?

- అనుమతుల పేరిట ఇష్టరాజ్యంగా అక్రమ తవ్వకాలు... కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతుల ఆందోళన
- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నిలుపుకోవాలి
- కొత్తపల్లి గ్రామంలో పట్ట భూముల్లో అనుమతుల పేరుతో అక్రమంగా ఇసుక తరలించేందుకు ఇసుక మాఫియా చేస్తున్న ప్రయత్నాలు అరికట్టి ఇసుక అనుమతులు రద్దు చేయాలి
- మిడ్జిల్ మండల బి.ఆర్.యస్ పార్టీ డిమాండ్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :**మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పట్టభూముల్లో అనుమతుల పేరుతో అక్రమంగా ఇసుక తరలించేందుకు ఇసుక మాఫియా చేస్తున్న ప్రయత్నాలు అరికట్టి ఇసుక అనుమతులు రద్దు చేసి గత ఎన్నికల్లో మిడ్జిల్ మండలం నుండి చెంచా ఇసుక తరలించకుండా కాపాడుతానని మండల రైతులకు ఇచ్చిన హామీని స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నిలబెట్టుకోవాలని మిడ్జిల్ మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు పాండు యాదవ్ ,మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్,మాజీ జడ్పీటీసీ శశిరేఖా బాలు,సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి లు డిమాండ్ చేసారు. అనుమతుల పేరిట ఇష్ట రాజ్యంగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామానికి చెందిన రైతుల భూముల్లో కూడా తవ్వడం జరుగుతుందని పలు మార్లు రెవిన్యూ పోలీసు అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఇసుక మాఫియా చెప్పినట్లు అధికారులు వ్యవరిస్తూ అడ్డుకుంటే కేసులు చేసి జైలుకు పంపిస్తాము అని పోలీసులు బయపెడుతున్నారు. అని రైతులు వాపోయారు అనుమతులు ఇచ్చిన దగ్గర కాకుండా సంబంధంలేని ల్యాండ్ లో ఇసుక తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదేమని రైతులు అడిగితె దాడులకు దిగుతున్నారు అని వెంటనే ఇసుక అనుమతులు రద్దు చేయాలని లేదంటే దుందుబి పరివాహక గ్రామాల రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చెపడతామని హెచ్చరించారు. రైతులను మభ్యపెట్టి అక్రమంగా మెయిన్ రోడ్డు నుండి బాట వేసి భూమిని ఆక్రమించుకున్నారు అని రైతులు తమ గోస తెలపడం జరిగింది. బాట నుండి పోవొద్దు అంటే కిరాయి మనుషులను ఏర్పాటు చేసి బెదిరింపులకు గురి చేస్తున్నారు అని వారు అన్నారు. రైతులకు బి ఆర్ యస్ పార్టీ అండగా ఉంటుంది అని కేసులకు భయపడే ప్రసక్తే లేదు అని అన్నారు. మిడ్జిల్ మండలనికి చెందిన కొంతమంది అధికారపార్టీ నాయకులు తప్పించుకునే విధంగా క్వారీ బి ఆర్ యస్ నాయకుల ప్రమేయంతో నడుస్తుంది అని తప్పించుకునే విధంగా మాట్లాడటం వారి అవివేకనికి నిదర్శనం అని అన్నారు. దీక్షలో ఉన్న కొంతమంది రైతులకు ఫోన్లు చేసి కంప్రమైజ్ కండి అని మాట్లాడటం కాంగ్రెస్ నాయకులకు తగదు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ లు రఫిక్,రాధిక వెంకట్ రెడ్డి, సునీతానర్సింహా రెడ్డి, మణెమ్మ కాడాయ్యా, వెంకటయ్య యూత్ వింగ్ అధ్యక్షులు బంగారు, షోషల్ మీడియా అధ్యక్షులు భీమ్ రాజ్, మాజీ ఉప సర్పంచ్ మతిన్,విద్యార్థి నాయకుడు నవీన్ చారి, యస్టి సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్ నాయకులు సీనియర్ నాయకులు కృష్ణానాయక్, శేఖర్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి, రాములు,బచ్చయ్య అంజి, కుమార్, రాజు,పాండు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యుత్ భారాన్ని తగ్గించుకొని ఆర్థిక లాభాన్ని పొందేందుకు గ్రామాల్లో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టర్ చాంబర్లో రెడ్కో, విద్యుత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ తో జిల్లాలో సోలార్ విద్యుత్ ప్లాంట్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ విద్యుత్ వాడకాన్ని తగ్గించుకొని దీర్ఘకాలికంగా ఆదాయం సముపార్జించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను ప్రోత్సహిస్తుందని ఈ విషయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రెడ్కో యం.డి. మనోహర్ రెడ్డి ని ఆదేశించారు. సోలార్ విద్యుత్ ను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పి.యం. సూర్య ఘర్ , పి.యం. కుసుమ్ పథకాలను అమలు చేస్తుంది. 5000 గృహాల కంటే ఎక్కువ ఉన్న రెవెన్యూ గ్రామాల్లో మోడల్ సోలార్ విలేజెస్ పోటీలను నిర్వహిస్తుందని, ఏ గ్రామంలో అయితే ఎక్కువ గృహాలు సోలార్ ప్యానెల్ పెట్టుకొని విద్యుత్ ఆదా చేస్తాయో అట్టి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా సౌర విద్యుత్ ఉపకరణాలకు రూ. ఒక కోటి అందించడం జరుగుతుంది. అదే విధంగా విద్యుత్ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో వ్యవసాయ పొలంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యుత్ శాఖకు అమ్ముకోవడం వల్ల ఒక యూనిట్ కు 3.13 పైసలు సంపాదించుకోవచ్చు. పి.యం.సూర్య ఘర్ పథకంలో గృహ సౌర విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొంత సబ్సిడీ ఇస్తుంది. కుసుమ్ పథకం కింద అయితే బ్యాంక్ ద్వారా 75 శాతం రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఇందులో 4 శాతం బ్యాంక్ వడ్డీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. జిల్లాలో సౌర విద్యుత్ ప్యానెల్ విస్తరణకు పంచాయతీ సెక్రెటరీ లు, ఎంపీడీఓ లతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు సౌర విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు మీసేవ కేంద్రంలో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో మీసేవ కేంద్ర నిర్వాహకులకు శిక్షణ ఇప్పించాలని రెడ్కో డి.యం. ని ఆదేశించారు.అదనకు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రెడ్కో డి.యం. మనోహర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్. ఈ. రాజశేఖర్, డి.ఎల్.పి. ఒ రఘునాథ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహ దేవాలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయాన్ని సందర్శించుకుని ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ వంశీకృష్ణ అనురాధ ప్రత్యేక పూజలు చేసినారు .ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహ దేవస్థానం కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, పాలకమండ సభ్యులు స్వరూప, శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రతాప్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మూకురాల మోహన్ గౌడ్, మాజీ సర్పంచ్ కాల్వ గోవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు భాస్కర్, శేఖర్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు బీమా 5లక్షల రూపాయలు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని రాయంపురం గ్రామానికి చెందిన రైతు అనారోగ్యంతో కురవ మల్లమ్మ మరణించారు వారి కుటుంబ సభ్యులైన భర్త జమ్మన్నకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయంను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా ద్వారా నిరుపేద కుటుంబానికి 5 లక్షలు రూపాయల చెక్కును అందజేశారు. ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు కురుమన్న, గోవిందు ,సంతోష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు - ప్రభుత్వం వినూత్న కార్యక్రమం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతుల సాగు సమస్యలం పరిష్కరించి, అధిక దిగుబడులను సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్శావిద్యా లయం సమష్టిగా రైతు ముంగిట్లో శాస్రవేతలు అనే ఒక వినూత్న కార్యక్ర మాన్ని రూపొందించింది. దీనిలో భాగంగా వ్యవసాయ పాలిటెక్నిక్, నారాయణపేట శాస్త్రవేత్తలు ఈ నెల 5 నుంచి జూన్ 15 వరకు జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించి రైతులకు సలహా లు, సూచనలు ఇవ్వను న్నారు దీనలో భాగంగా జిల్లా లోని మద్దూరు, గుండుమ ల్,జాజాపూర్, పేరపల్లి, బైరంకొండ, కంసానపల్లి, గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది.ఈ వానా కాలంలో రైతులు వేయవలసిన పంటలు, ఎంచుకోవలసిన విత్తనాలు, యూరియా వాడకాన్ని తగ్గించడం, రసాయనాలు వాడకం తగ్గించడం, సాగునీటి సద్విని యోగం, పంట మార్పిడి, పురుగు, ఎరువులు, రసాయనాలను భద్రపరుచుంచడం నేల హస్రావరణ పరిరక్షణ వంటి పద్ధతులు మెలకువలను రైతులకు ఇవ్వనున్నరు. శాస్త్రవేత్తలతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరు అవుతారు. కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్ని వ్యవసాయ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ పరిమళ కుమార్, డా. జేడి, సరిత కోరారు.

## జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలి : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలనీ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఈనెల 1న హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఛాంపియన్ షిప్ పోటీల్లో బాలమని 49 కేజీ ల కేటగిరీలో,శివరంజని 73 కేజీల కేటగిరిలో గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయస్థాయికి ఎంపిక అయ్యారు. ఈ క్రీడాకారులు ఎంపిక కావడంపట్ల జిల్లా కలెక్టర్ క్రీడాకారులను సోమవారం సన్మానించారు. ఈనెల 25వ తేదీ నుండి చండీగఢ్ లో జరిగే జాతీయస్థాయిలో ఛాంపియన్ షిప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని జిల్లాకు పేరుతీసుకురావాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ , అసోసియేషన్ సెక్రెటరీ రవికుమార్, పీడీలు బాలరాజ్ వెంకటేష్ సాయినాథ్ బాలరాజ్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్

నారాయణపేట జిల్లా : ఊట్కూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757